"మంజూ ఎవరే అతను" అన్నది సరళ చెల్లెలి వంక తీవ్రంగా చూస్తూ. తనకంటే అది ఐదేళ్లు చిన్నది. ఇంకా డిగ్రీ కూడా చేతికి రాలేదు. రోడ్డుమీద కనబడ్డ ఒక యువకుడితో కాసేపు పక్కకి నిలబడి మాట్లాడ్డమే కాక, తనకు పరిచయం కూడా చేయనందుకు భగ్గున మనస్సు మండింది.

సరళ చికాకుగా చూస్తూ 'నేను పోతున్నాను, నువ్వు తర్వాత రా' అన్నట్లు సైగ చేసి తను రెండడుగులు వేశాక మంజు కదిలి వచ్చింది. అతను కూడా ఒక చూపు సరళవైపు పడేసి, ముందుకు కదిలాడు.

చుర్రుమనే ఎండ, బస్సు దొరకలేదు. ఆటోకి డబ్బు ఖర్చుపెట్టడం సరళకి ఇష్టం లేదు. అక్కగానీ తనతో లేకపోతే ఈ పాటికి ఆటోపిలిచి ఎక్కేసి, ఐదో పదో తగలేసేదే మంజు. కానీ సంపాదిస్తూ, అన్నిటికీ తనకు ఆంక్షలు పెట్టే అక్కను కాదని, డబ్బు ఖర్చుపెట్టే స్థితికి ఆమె యింకా చేరుకోలేదు.

గబగబా నడుస్తూనే మళ్లీ అడిగింది సరళ "ఎవరే అతనూ? నడిరోడ్డు మీద నిలబడి పండు వెన్నెల్లాగ ఆ కబుర్లేమిటి?" అన్నది.

అప్పటికీ జవాబు ఇవ్వని మంజు, ఏం చెప్పాలా అని ఆలోచిస్తున్నదేమో అని తలతిప్పి చూసింది సరళ, వేగం హెచ్చిస్తూ నడుస్తోంది అది. ముఖం ఎర్రబడింది. నొసలు చిట్లిస్తున్నది.

"ఏమే? మాట్లాడవే? అడుగుతోంటే చెప్పే అవసరం లేదా?" అన్నది రోడ్డుమీది ధ్వనులకు మించి అరుస్తూ.

"ఎవరో ఫ్రెండు!" అనేసి, వెంటనే "ఇంకో స్టేజి వరకు నడుద్దామంటావా? ఇక్కడే మా ఫ్రెండు ఇల్లుంది. వెళ్లి మంచినీళ్లు తాగుదామా!" అన్నది మాట మారుస్తూ మంజు. తనకి అధికారం కింద అణగి వుండడం ఎంత అయిష్టమో స్పష్టం చేసింది. ఆ తర్వాత కూడా ఒకటి రెండు సార్లు అతను కనబడ్డాడు.

"నీకు అందరూ ఫ్రెండ్సే! పద, నీళ్లు తాగుదాం" అన్నది సన్నగా సరళ.

మంజు టైపు, కుట్టు క్లాసులనించి తిరిగివస్తూ, అక్కని ఆఫీసు దగ్గర కలసి బస్సు ఎక్కుతుంది. కలిసినప్పుడల్లా మంజు అతనితో సంతోషంగా మాట్లాడినట్లు తోచేది సరళకి. ఏమిటో ఇబ్బందిగా వుండేది వాళ్ల ధోరణి. చివరికొకసారి "మా అక్క మిస్ సరళ, ఇక్కడే పెన్షన్ ఆఫీసులో పనిచేస్తోంది. ఈయన మణిబాబు జె.ఎన్. మెడికల్ కంపెనీలో ఉద్యోగం" అని పరిచయం చేసింది.

మణిబాబు పేరుకేగానీ, రూపానికి మణిలాగా లేనేలేడు. మంజు మాత్రం ఎర్రని మాణిక్యం. వాళ్లిద్దరూ అనవసరమైన చనువుతో, చిరునవ్వులు పంచుకుంటూ గొంతులు తగ్గించి, ప్రత్యేకమైన అర్థాలతో మాట్లాడుతున్నారని అర్థమైంది సరళకి. మంజు కాలేజీ వాళ్లతో కలసి





# మైథిలి

మైసూరు విహారయాత్ర వెళ్ళినప్పుడు, టూరిస్టు గుంపుల్లో కలసిన అబ్బాయి ఈ మణిబాబు. కళ్లతో వెతకి వెతకీ చూపులు కలిపి, పలుకరించుకొని చిరునామాలు తెలిసికొని, టెలిఫోన్లలో మాట్లాడుకొని, ఉత్తరాలు వ్రాసుకొని అల్లా అల్లా అల్లుకున్న స్నేహలత అది. ఇంత అందంగా ఆ పరిచయాన్ని గురించి విప్పిచెప్పింది మంజు. దానికి సిగ్గులేదు. ఏదీ దాచే ప్రయత్నం లేదు.

సంగతి పూర్తిగా తెలిసేటప్పటికి సరళ మనస్సు కుతకుతమని ఉడికిపోయింది. దీని బ్రతుక్కిది ప్రేమించడం మొదలుపెట్టిందని కసిగా తిట్టుకుంది. ఐదుగురు ఆడపిల్లల్లోనూ మూడోది మంజు, పెద్దది తనూ, ఆ తర్వాత కళ్లులేని పిల్ల కరుణనీ మరచిపోయి, తను ప్రేమలో పడేంత అవాంతరం దానికేమొచ్చిందని వందసార్లు ప్రశ్నించుకొంది సరళ.

తన కళ్లెదురుగా తాండవిస్తున్న ఈ రహస్యాన్ని భరించలేకపోయింది. పాపం చెల్లి అని జాలిపడే అవసరం కనబడలేదు. చివరికింక తల్లి చెవిలో వేసింది. మంజు, మణిబాబుతో తిరుగుతోందనీ, వాళ్ల ప్రేమ తీవ్రరూపం దాలుస్తున్నదనీ. చిన్న వాళ్లిద్దరూ ఇంట్లోలేనప్పుడు, పెరట్లో జామచెట్టుకింద, నూతిగట్టుమీద కూచోపెట్టి తల్లి సుగుణ మంజుని దులిపేసింది. సరళ అంటించి వదిలేసిన అగ్ని సెగలై వ్యాపించింది. జామరెమ్మలు పిచ్చిగంతులు వేస్తూ, రెండోపిల్ల కరుణ, నిలబడి, చెవులు వప్పగించి వింటున్నది. పొమ్మని ఎవరేనా అనేవరకూ ప్రతీది వినటం కరుణకు అలవాటు.

"ఎవడువాడు? ఏ కులం?" అంటూ ప్రశ్నల పరంపరతో అదరగొట్టింది అమ్మ. "మన కులంవాడు కాదు. కానీ కట్నంలేకుండా నన్ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగా వున్నాడు" అని మంజు సమాధానం యిచ్చింది.

"ఉంటాడే! ఎందుకుండడు? చక్కని చుక్క వెంటబడుతోంటే కులుకుతూ సిద్ధపడతాడు. పెళ్లి పెళ్లి అని వెంపర్లాడటానికి నీకేమంత తొందర ముంచుకొచ్చింది? వీళ్లందరికీ తలా గుక్కెడు విషమిచ్చేయమని వాడికి చెప్పలేకపోయావా?" గొంతు నొక్కుకుని, వత్తి పలుకుతూ, కర్కశంగా అడుగుతోంటే, మంజు తలవంచుకోలేదు. దీనంగా, వణికుపోతూ నీళ్లు నమలలేదు. "మా ఇద్దరికీ ఇష్టం. ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకుంటాం. మీ కిష్టమున్నా లేకపోయినా అది తప్పదు" అని ఖచ్చితంగా జవాబిచ్చింది.

ఈ జవాబుకి తల్లి దిమ్మెరపోయింది. తను కనిపెంచిన పిల్లేనా ఇది? ఇంత పాడు ఆలోచన, ఇన్ని మాటలు ఎక్కడ నేర్చుకుంది? ఎప్పుడు దీని బుర్ర ఇలా కుళ్లిపోవడం ఆరంభించింది అనేది ఆమెకు అర్థం కావడం లేదు.

మొండితనంగా ఎదిరించే మంజుని ఏం చేయాలి?

"అసలు ఎల్లా తగులుకున్నాడే వాడు?" అనే ప్రశ్నకు ఎంత మొరటుగా అన్నావు ఆ మాట, అన్నట్లుగా ఎంతో అసహ్యంగా తల తిప్పుకుంది మంజు. సరళకిదంతా సినిమా చూస్తున్నట్లుంది. తనకి ఇరవై అయిదు నిండి ఇరవై ఆరు. ఇంతవరకూ ఏ అబ్బాయిమీద ప్రేమ అనేది ఉదయించే అవకాశం రాలేదు.

జామచెట్టు ఆకుల్లోంచి నారింజ రంగు ఎరుపురంగు ఎండ పడడం కూడా మాయమై, చీకట్లు కమ్ముకుంటున్నాయి. చిన్న వాళ్లిద్దరూ బయటనించి వచ్చినట్లు అవతల సందడి వినిపించి తల్లి లోపలకు నడిచింది. "దీని అంతేమిటో నువ్వు తేల్చవే సరళా! నాన్నగారికి తెలిసిందంటే, గొంతు నులిమి, ఈ బావిలోకి తోసేస్తారని చెప్పు!" అన్నది.

దాని అంతు ఎల్లా తేల్చాలో సరళకి అర్థం కావడంలేదు. "విన్నావా అమ్మ చెప్పింది!" అన్నది సన్నగా. మంజు కస్సుమని లేచింది. "విన్నాలే! నీ కెందుకే నా పర్సనలు విషయాలు? నీకూ కరణకి కాకుండా, నాకు పెళ్లయిపోతోందేమోనని కుళ్లుతో అమ్మకు చెప్పావు నా సంగతి! ఎప్పుడో నేను అతన్ని పెళ్లి చేసుకుంటానని, ఇప్పుడే అంత రాద్ధాంతం చేయాలా? భూమి బద్దలైనా, ఆకాశం విరిగి మీద పడినాసరే, నేను మణిబాబునే పెళ్లి చేసుకుంటాను. అమ్మ, నాన్న ఎవ్వరూ ఆపలేరు!" అన్నది బిగ్గరగా.


ఈమాట మంజు అంటుంటేనే తండ్రి వచ్చాడు అక్కడికి. ఆయన్ని చూడగానే భయంతో ముఖం ఎర్రబడింది. ఆ భయం కూడా కొద్దిగానే, "ఏమిటమ్మా? అమ్మ, నాన్న, ఇంకెవ్వరూ ఆపలేనిది?" అన్నాడు మురళి. చాలావరకు నెరసిపోయిన జుట్టు, ఎండకు నల్లబడి ఉబ్బినట్లున్న నరాలతో అలసిన ముఖము. కష్టాలు గీతలై బుగ్గలమీద నుదుటిమీద పరుచుకున్నాయి. సరళ గొంతులో దుఃఖం మెదిలింది. పాపం, ఈ నాన్నని ఇంత భయంకరమైన సత్యం నుంచి ఎల్లా కాపాడుకోవడం?

"ఏంలేదు నాన్నా! అక్క ఏదో అంటుంటేను" అనేసింది మంజు. నాన్న అసలు విషయం పసిగడతారేమోనని, అమ్మ ఏదైనా చెప్పిందేమోనని సరళ కూడా భయపడింది. కానీ ఆ మాట ఎత్తలేదు నాన్న. "రెడ్డిగారు రమ్మన్నారమ్మా, నీ ఉద్యోగం గురించి. నువ్వు అప్లికేషను సిద్ధం చేయి. రేపు ఇద్దరం వెళ్లి యిచ్చేద్దాం" - అన్నాడు మురళి.

మంజు ఇందుకు ఏమంటుందోనని సరళ అనుమానంగా చూసింది. 'దీనికి ఉద్యోగం దేనికి నాన్నా, పెళ్లి చేసుకుని తుర్రుమంటుంది' అనాలని నోటి దాకా వచ్చి, నాన్న మీద జాలితో, గౌరవంతో ఆగిపోయింది.

"అల్లాగేనాన్నా! రేపు అప్లికేషను టైపుక్లాసులో టైపుచేస్తాను. ఉద్యోగం వచ్చేస్తే బాగుంటుంది" అన్నది మంజు ఉత్సాహంగా.

చింపిరి వెంట్రుకలా ప్రారంభమైన ఈ సమస్య ఎల్లా పరిష్కారమవుతోందనని సరళ ఆరాటం. రోజులు గడుస్తున్నాయి. మంజు ప్రేమాయణం నిరాఘాటంగా కొనసాగుతోంది. అక్కకి తెలిసింది. అమ్మకి తెలిసింది. కళ్లు



### మాధురి పునఃప్రవేశం!?

అమెరికాలో కొడుకును కని 'ఆరీవ్' అని పేరు పెట్టుకున్న తరువాత ముంబయికి వచ్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నదిట మాధురీదీక్షిత్- నేనే. ఈ సెప్టెంబర్ నుంచి మళ్లీ చిత్రాల్లో చేస్తున్నానని ప్రకటించింది. ఇదేమిటంటే, "వర్కింగ్ మదర్స్ లేరేమిటి? అంత విచిత్రంగా అడుగుతారేం? నేను కూడా ఇటు పిల్లాణ్ని చూసుకుంటూ, అటు చిత్రాల్లో నటించాలనుకుంటున్నా. తప్పేమిటి?" అంటూంది.



### సంగీతదర్శకుణ్ణి మార్చిన భన్సాలి

**బా**లీవుడ్ దర్శకుడు సంజయ్ లీలాభన్సాలి చిత్రాలకు ఇస్మాయిల్ దర్బారే సంగీతం సమకూర్చటం పరిపాటి. కానీ ఇప్పుడందుకు భిన్నంగా. సంజయ్. తన తరువాతి చిత్రం 'బాజీరావ్ మస్తానీ'కి ఏ.ఆర్. రహమాన్‌ను బుక్ చేశాడు. అసలు 'హమ్ దిల్ దేచుకే సనమ్' సమయంలో సైతం సంజయ్, ఇస్మాయిల్ గొడవ పడ్డారు. అందుకనే 'దేవ్‌దాస్' తీస్తున్నప్పుడు. సంగీతం కోసం అందరినీ పరిశీలించి. చివరికి ఇస్మాయిల్‌తోనే చేతులు కలిపి చిత్రం ముగించాడు. ఇప్పుడు మాత్రం మార్చేశాడు.

లేకపోయినా చిన్నక్క పసిగట్టింది. ఊహవచ్చిన చిన్న చెల్లాయిలిద్దరూ చిత్రంగా చూస్తున్నారు మంజువంక. అందరికీ ఈ రహస్యం తెలిసిపోయింది. ఇంటికి పెద్ద దిక్కు అయిన మురళీకి తప్ప. కానీ ఒకనాడు బ్రహ్మాండం బ్రద్ధలైనట్లు ఈ గుట్టు బట్టబయలైంది.

సరళకోసం ఎవరో పెళ్లివారొచ్చారు. ఆ పెళ్లికొడుకు తమ్ముడు తీరా మంజుని చూసి "హాయ్!" అన్నాడు.

"మా అమ్మాయి మంజు మీకు తెలుసా!" అన్నాడు మురళి ఆశ్చర్యపోతూ, "నాకు - నాకు తెలియదండీ!" అన్నాడు పెళ్లికొడుకు.

రెండొ కుర్రవాడు మాత్రం,.......... కళ్లెగరేసి, "మీ సిస్టర్‌కు మణిబాబు తెలుసా!" అన్నాడు.

"ఆ తెలుసు" అన్నది మంజు మంచి నీళ్లగ్లాసు అందిస్తూ. సరళ గుండెల్లో రాయిపడింది! వీళ్లుగూడా మణిబాబు తాలూకు మిత్రబృందమా అని, ఆ సంబంధం కుదరలేదు.

కారణం సరళ ఊహించుకుంది. అమ్మతో అనేసింది. ఆమె మురళీతో చెప్పింది. అంత ముంచుకుని వచ్చాక ఇక దాచేదేముంది? ఆరోజు ఆదివారం. చిన్నవాళ్లిద్దరూ సినిమాకి వెళ్లారు. పెద్దవాళ్లు తలంట్లు, బట్టలు ఉతుక్కోవడం, ఇల్లు శుభ్రపరచటం వంటి వాటితో అలసిపోయారు. మంజు పొద్దున్నే పనులు పూర్తి చేసుకుని ఎక్కడికో వెళ్లింది. "ఫ్రెండు" ఇంటికి అని చెప్తుంది ఎప్పుడూ. సరళ గ్రహించింది ఎక్కడికి వెళ్లిందో. అమ్మతోనే బిగ్గరగా చెప్పింది. ఫలానా అబ్బాయిని కలుసుకోవడానికి వెళ్లింది అని.

ఆ పిల్ల చేస్తున్న అపభ్రంశపు పనివల్ల సంసారం పునాదికే ప్రమాదం అని తెలిపోయింది. మంజు తిరిగి వచ్చేసరికి ఇంటి పరిస్థితి అగ్నిపర్వతంలాగా లోపల ఉడికిపోతున్నది.

బిడ్డ ఎండనపడి వచ్చింది. మంచినీళ్లు ఇద్దామా అని అమ్మ కూడా అనుకోలేదు. ఆకలేమో, అన్నం తింటుందేమోనని కన్న తండ్రి ఆలోచించలేదు. "ఎక్కడెక్కడ తిరిగి వచ్చావు?" అని గాండ్రించాడు మురళి. మంజు ఒక్క క్షణం బిత్తరపోయింది.

"కాలేజీలో చదువుకోమని పంపించామా, ఊరి మగాళ్లతో బలాదూర్లు తిరగమని పంపించామా? ఆయన ముఖం చూడవే! రక్తం రూపాయలుగా మార్చి జీతాలు కడుతున్నారు కదటే! కొంపకు చిచ్చుపెట్టమనీ, వెన్నులో కత్తిపోటు పొడవమనా చెబుతున్నాయి నీ చదువులు? గుమ్మం కదిలావంటే చంపేస్తాను" అని ఇల్లెగిరిపోయేటట్టు అరిచింది సుగుణ.

మంజు రెప్పలు కూడా ఆర్పకుండా తల్లివంక చూస్తోంది. "దెయ్యంలాగా గుడ్లప్పగించి చూస్తావేం? నోట్లోంచి మాట రావటంలేదా?" అన్నది.

"ఏం మాట్లాడను?" అంది కొంచెం పెద్ద స్వరంతోనే మంజు.

"వాడెవడసలు? అంత మోహించి మతి పోగుట్టున్నావటే? నువ్వు చేసే పాపానికి, మీ అక్కలిద్దరూ పెళ్లి, పేరంటం లేకుండా అఘోరిస్తారు జీవితాంతం, నీ కళ్లెదురుగా. నీకు ఆ జ్ఞానం వుందా? కులం, గోత్రం, వంశం, సంప్రదాయం ఏమైనా చూసుకోవడం వుందా? ప్రేమేమిటి ప్రేమ? ఇదేమైనా సినిమా అనుకున్నావా? కనిపించిన వెధవ నవ మన్మధుడైనాడా నీ కళ్లకి? రెండురోజులు యిక యిక పకపకమని నవ్వేటప్పటికి వాడు ప్రాణ సమానమైనాడా?" అదేవిధంగా వడగళ్లుగా, గులకరాళ్లుగా దులిపేస్తోంది సుగుణ. మురళి సరేసరి, తనూ మాట కలిపి కేకలేస్తున్నాడు.

అంతా విన్న మంజు కిటికీన జేరగిలబడి, "ఇంతకీ నేను మణిబాబుని పెళ్లి చేసుకోకూడదంటారా" అన్నది.

"అంటావా? చీరి ఎండేస్తామా? ఇంకా నిదానంగా అడుగుతోంది. సిగ్గు లేదూ?" అన్నది సుగుణ మళ్లీ.

కిటికీలోకి ఎక్కి, కాళ్లు వేళ్లాడేసుకుని కూర్చుంది మంజు.

'అమ్మా! నాన్నా! వినండి. మీరు నాకు చదువు చెప్పించారు. ఎందుకు? విద్య, విజ్ఞానం, విజ్ఞానం, వివేకం రావటానికేగా! అవి వచ్చాయి. నాకు ఎంతో ఇష్టమైన అబ్బాయిని నేను పెళ్లిచేసుకుంటాను. దానికేమిటి అభ్యంతరం? కులాల పట్టింపులు వుండకూడదని పెద్దవాళ్లంతా చెబుతున్న ముక్కలు, నేను ప్రత్యక్షంగా చేసి చూపిస్తాను. నా దోవన నేనుపోతాను. మణిబాబుని యిక్కడికి రమ్మని పిలిస్తే వస్తాడు. వద్దంటే మానేస్తాడు. మీకు పైసా ఖర్చు లేదు. ఇంకెందుకింత రాద్ధాంతం?" అన్నది సాఫీగా. చక్కగా కంఠస్థం చేసిన ఉపన్యాసం చెబుతున్నట్లు.

మురళికి మహోగ్రంగా ఆవేశం వచ్చేసింది. ముఖం ఎర్రబడింది. కణతలు ఉబ్బాయి. చేతులు వణికాయి. చెమటలు పట్టాయి. కూలబడ్డాడు. గుండె నొప్పి వచ్చింది. మంజుతో సహా అందరూ పరుగులు పెట్టి, మురళిని డాక్టరు దగ్గరకు తీసుకుని వెళ్లారు. పరీక్షలు, చికిత్స, విశ్రాంతి - మరోసారి ఇల్లాగవస్తే ప్రాణానికే ప్రమాదం అనే హెచ్చరింపు. వీటితో ఒక వారం, పదిరోజులు ఇంట్లో ప్రతి ఒక్కరూ ఆయన్ని కంటికి రెప్పలా చూసుకోవడంలో నిమగ్నమైనారు.

నీరసంగా ఉన్నా, ఎక్కువ మాట్లాడి ఆవేశపడవద్దని అందరూ చెప్పినా చూపులతోనే మందలిస్తున్నాడు మురళి. "ఎంత పని చేశావమ్మా!" అనగలిగాడు మంజుని. కన్నతండ్రిని కుప్పకూల్చిన దారుణానికి ఆమె బాధ్యురాలని తేలిపోయింది.

"భ్రష్టాకారమా! నీవల్ల ఈ సంసారానికి ఎంత చేటువచ్చిందో చూడు. ఎప్పటికి తేరుకొని, ఇల్లు చేరుతారో ఆయన!" అని విలవిలలాడింది సుగుణ. హత్యచేయబోయి విఫలమైన నేరస్తురాలిని చూచినట్టు అక్కలు, చెల్లెళ్లు మంజుని చూసి తప్పించుకుంటున్నారు.

మురళి ఇంటికి వచ్చాడు. కోలుకోవడానికి మరొక నెలైనా పడుతుంది. మంజు మాత్రం యథాప్రకారం తన ఇష్టమొచ్చినట్టు బైటకు వెళ్లివస్తోంది. సాయంత్రం సరళ ఆఫీసుకి వెళ్లి ఇద్దరూ కలిసే వస్తున్నారు. ఒకనాడు హఠాత్తుగా మణిబాబు కనబడ్డాడు. మంజు ముఖంలో రంగులు మారాయి. అక్క దగ్గరకు వచ్చి "నువ్వింటికిపో వే! నే తర్వాత వస్తాను" అని

జవాబు కోసం చూడకుండా అతడ్ని కలుసుకొని రోడ్డుదాటి అవతలి పక్కకి వెళ్లిపోయింది.

సరళ అలా చూస్తుండిపోయింది. వాళ్లు కనిపించకుండా పోయాక, తనూ ఒక బస్సు ఎక్కింది. ఇంటికి చేరాక అమ్మతో ఏమీ చెప్పలేదు. ఆమెకి ప్రాణం విసిగిపోయింది ఈ మంజు వ్యవహారంతో. అదేమీ చిన్నపిల్ల కాదు. నాన్న ప్రాణం మీదకు వచ్చినా లెక్కలేనట్టు, ప్రేమలో మునిగిపోయి, సిగ్గు లేకుండా పెళ్లి చేసుకుంటున్నది.

రాత్రి చాలా పొద్దుపోయాక వచ్చింది మంజు. బట్టలు మార్చుకుని, కాళ్లు చేతులు కడుక్కుని, ఒక మూలమంచంమీద పడుకొంది. ఈ మధ్య ఆమెనెవరూ పట్టించుకోవడం లేదు... వుంటే వుంటుంది, తింటే తింటుంది అన్నట్లు వదిలేస్తున్నారు. సరళ ఒకమాటు దగ్గరకు వెళ్లి, చేతిమీద గట్టిగా తట్టి, "ఏయ్! లే,లే అందరూ అన్నాలు తినేసారు. అమ్మ ఎంతసేపు కూచుంటుంది నీకోసం?" అన్నది బిగ్గరగా. మంజు గబుక్కున లేచి వెళ్లి పళ్లెంలో ఇంత అన్నం పెట్టుకుని, చారు, మజ్జిగ గుమ్మరించుకొని తినేసింది.

చేతులు తుడుచుకుని, నాన్న పడుకున్న గదిలోకి తొంగిచూసింది. మురళి పక్కకి వత్తిగిల్లి పడుకున్నాడు. సుగుణ పక్కనే కూచుని వీపు మీద నిమురుతోంది. మంజు వెళ్లి పక్కన నిలబడ్డది. ఏమిటన్నట్టు చూసింది సుగుణ. కళ్లు వాల్చుకున్న మంజు పెదవులు కదిలాయి. బుగ్గలు అదిరాయి. కానీ మాట రావడం లేదు. "ఏమిటే?" అన్నది కటువుగా సుగుణ. కళ్లు విప్పి చూసిన మురళి, "ఏమిటమ్మా?" అన్నాడు నీరసంగా.

మంజు మంచాన్ని ఆనుకుని కూలబడి బిగ్గరగా ఏడ్చింది. "నాన్నా! నేను ఆ పెళ్లి చేసుకోను. చెప్పేశాను. నావల్ల మీకింకే బాధ లేదు. రెడ్డిగారి ఉద్యోగం ఆర్డరు రేపు ఇస్తానన్నారు. నేను సంపాదిస్తాను. మిమ్మల్ని కష్టపెట్టను" అని తెరలు తెరలుగా ఏడుస్తూ చెప్పింది.

ఆమె బిగ్గరగా మాట్లాడింది కాబట్టి ఇంట్లో అందరికీ వినిపించింది. "బంగారు తల్లి!" అన్నాడు అస్పష్టంగా మురళి. సుగుణకి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. "ఇలారా అమ్మా!" అని దగ్గరకు తీసుకుని మంజు తల నిమిరింది. ఇంటి వాతావరణం ఆ క్షణం నుంచి మారిపోయింది.

మంజు ఉద్యోగంలో చేరింది. సరళ సాయంత్రం పూట తనే బయలుదేరి నడిచివెళ్లి, మంజు ఆఫీసు దగ్గర నిలబడి, వెంటబెట్టుకుని వచ్చి బస్సు ఎక్కుతున్నది. జీతాలు వచ్చిన మొదటివారంలో ఒకనాడు సరళ, "పదవే! నీకు బాగా తిండి పెట్టిస్తాను. ఈవేళ ఓవర్ టైము డబ్బులొచ్చాయి" అన్నది. ఇద్దరూ టాంకుబండు వరకు నడుస్తూ వెళ్లారు. రకరకాల పదార్థాలను చెల్లికి పెట్టించింది సరళ. మంచి ఐస్‌క్రీం కొనుక్కుని బెంచిమీద కూర్చున్నారు.

"మణిబాబు కనబడ్డం లేదేమే? ఏం చెప్పావతనితో?" అన్నది సరళ చాలా మామూలుగా. చల్లగా గొంతులోకి దిగుతున్న ఐస్‌క్రీంతో పాటు వినదగ్గ సరసమైన విషయం మణిబాబు కథ.

మంజు మాట్లాడలేదు. దూరానికి పరధ్యానంగా చూస్తూ, ఐస్‌క్రీం కూడా తినడం ఆపేసింది.

"తిను కరిగిపోతుంది. నువ్వు ఎప్పుడూ ఇంతేనే! ముంగిలా ఏదీ చెప్పవు. అడిగితే కోపం" అన్నది సరళ అధికారంతో. అయినా మంజు పలకలేదు. "అబ్బబ్బా! నీ సంగతులేమీ అడగను గానీ, తినవే!" అని బలవంతంగా ఆమె నోట్లోకి తోసేసి, రుమాలుతో చెల్లి మూతి తుడిచింది సరళ. బలవంతాన మింగింది మంజు.

"అక్కా! మనకి బతుకు చాలా కష్టమే!" అన్నది. అంత బరువైన మాట ఎప్పుడూ ఆ పిల్ల నోట వినలేదు ఎవ్వరూ. "ఇప్పుడే వచ్చిందే అంత కష్టం నీకు? నువ్వు చెప్పిన మాటలు విని నాన్న సంతోషంతో బాగా కోలుకుంటున్నారు" అన్నది సరళ.

ఆమె వంక దిగాలుగా చూసింది మంజు. "మణిబాబు సంగతి అడిగావు కదా! అతను వేరే పెళ్లి చేసుకుంటున్నాడు" అన్నది. పెదవి కొరుక్కుంటున్నది. కళ్లలో నీరు గిర్రున తిరిగిపోతోంది. చెల్లి భుజం మీద చేయివేసింది సరళ. సంసారం కోసం తన ప్రేమనే త్యాగం చేసినందుకు దానిమీద చాలా అభిమానంగా వున్నది సరళకి.

"మరి అతడిని అంతగా ప్రేమిస్తే, ఎందుకు వదిలేశావు? పెద్దవాళ్లు ఏదో సర్దుకునే వాళ్లు. నీ దోవన నువ్వు పెళ్లి చేసేసుకోవలసింది కదా!" అన్నది సానుభూతిగా లోపల అంతరాత్మ, 'అన్నీ దొంగమాటలు, కొయ్యకు' అని సణుగుతూనే వున్నా పైకి భారీగా అనేసింది.

"నేను ప్రేమించాను అక్కా! లోకంలో ఇంకేమీ నాకు అవసరం లేదన్నట్టు, పిచ్చిగా ప్రేమించాను, కానీ అతనే, మరో అమ్మాయితో పరిచయం చేసుకుని, లక్షరూపాయలు కట్నంగా తీసుకుని పెళ్లి చేసుకుంటున్నాడు. నన్ను, అతనే కాదన్నాడు. ఆ మాట మీకెవరికీ చెప్పటం ఇష్టం లేకపోయింది. ఏదో త్యాగం చేసినట్టు, నాకే బుద్ధి వచ్చినట్లు నాన్న దగ్గర ఫోజు పెట్టాను" అన్నది. కంఠంలోని దుఃఖం విరిగి ఆమె మాటలను తడిపేస్తోంది.

సరళ ఆమెను దగ్గరకు తీసుకుంది. 'ఈ చెల్లి నాది, పాపం పిచ్చి పిల్ల మనదే' అని గుండెలో జాలి కదిలింది. దాని వంక చూసింది. ఆపడం చేతకానట్లు ఏడుస్తోంది. ఎంత కష్టపడ్డదో పాపం! "పోనీలేరా కన్నా! ఇంకా ఎంతో మంచివాడు నీకు దొరుకుతాడులే!" అన్నది సరళ.

తనకు మరొకడు దొరకడని ఏడుస్తోందా మంజు? పొగరుగా ఎత్తిన ముఖంమీద, నమ్మినవాడు కొట్టిన దెబ్బకు లోలోపల రక్తం చిమ్మగా తట్టుకోలేక ఏడుస్తోంది. పిడుగై మీద పడిన నిరాశని ఒంటరిగా మింగలేక ఏడుస్తోంది.

పసిమొగ్గ తునిగి, కిందపడి, వికసించే ధైర్యం లేక వాడిపోతున్నది. తుపాకీ గుండు తగిలిన పక్షి బాధ తెలియకుండానే నేలవాలిపోయింది. ■

## పారితోషికం తగ్గించుకున్నాడు

అప్పుడోసారి ఐశ్వర్యారాయ్‌కి జీప్ ఆక్సిడెంట్ అయినప్పుడు, ఆమె పడిపోయిన చోటి నుంచి బయటికి తీసినవాడు అక్కీ అనే అక్షయ్ కుమార్. అప్పటి నుంచి ఆ ఇద్దరి మధ్యా స్నేహం నెలకొనివుంది. ఆమెను ఎంత నాజూగ్గా చూసుకుంటాడో అక్కీ! అని అంతా అనుకుంటున్నారు. 'ఖాకీ' చిత్రంలో ఐశ్‌తో చేయటానికి అక్కీ, తన పారితోషికం సైతం తగ్గించుకునేందుకు సైతం అంగీకరించాడు. ఐశ్‌తో నటించటమా. మజాకా?

